
23-03-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 183 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి




నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799



# తెలంగాణపై కుట్రలు

- రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం
- స్పష్టం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దేనని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సింగిల్‌గా అధికారంలో వస్తామని ఉద్ఘాటించారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కోరుకంటి చందర్ మహా పాదయాత్ర ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్ కు చేరుకున్నారు. పాదయాత్ర చేసి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. పదేళ్లు తమ హయాంలో తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు. తెలంగాణకు ఆనాడు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మోసం చేసిందని కేసీఆర్ విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని చెప్పారు. బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో

...మిగతాది 2 లో



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

- డీలిమిటేషన్‌ను మేం అంగీకరించం..?
- ద్వితీయ శ్రేణి పౌరులుగా మారే ప్రమాదం ఉంది
- జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవు
- లోక్‌సభ సీట్లను మరో 25 ఏళ్లు పెంచకూడదు... రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం... తమిళనాడు సి.ఎం.స్టాలిన్

**జయభేరి, చెన్నై, మార్చి 22 :**

కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెన్నైలో సమావేశమైన దక్షిణాది రాష్ట్రాల్లోని కొన్ని పార్టీలు తీర్మానించాయి. ఒక జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని భావించాయి. అందుకే పాతికేళ్ల పాటు ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు చేసిన కొన్ని తీర్మానాలను సమావేశానికి హాజరైన నేతలు చర్చించి ఆమోదించాయి. కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్ణయించారు. వివిధ పరిస్థితులు కారణంగా వివిధ పార్టీలు సమావేశానికి రాలేకపోయాయని నేతలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ కూడా ఈ సమావేశానికి రాలేకపోయిందని అన్నారు. ఆ పార్టీ తమతోనే ఉందని ఎంపీ కనిమొళి

...మిగతాది 2 లో





# బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..?
## ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?

**జయభేరి, హైదరాబాద్, మార్చి 22:**

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

...మిగతాది 2 లో





# జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు

2 లో



2 లో

# మీ హయాంలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?

- మీరు అస్తవ్యస్తం చేసిన వ్యవస్థలను మేము గాడిలో పెడుతున్నాం
- మీరు చేసిన అప్పులు తీర్చలేక అవస్థలు పడుతున్నాం
- కాళేశ్వరం పై గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక ఎకరాకు నీళ్లు ఇచ్చారా?
- ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్కరోజైనా నడుచుకున్నారా? ఆర్థిక క్రమశిక్షణ లేనిది మీకా? మాకా? ప్రతి ఏటా బడ్జెట్ పైచర్చ ముగింపు సందర్భంగా గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణపై కుట్రలు

కలిపారని మండిపడ్డారు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదని చెప్పారు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని ఉద్ఘాటించారు. తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ నేతలు పోరాడాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మీ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

ప్రకటించారు. వచ్చే సమావేశానికి ఆ పార్టీ కచ్చితంగా వస్తుందని అభిప్రాయపడ్డారు. రెండో సమావేశం హైదరాబాద్‌లో పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. మిగతా నేతలతో చర్చించి ఓ నిర్ణయానికి వద్దామని ఆయనకు స్టాలిన్ సూచించారు. జేఏసీని ఎవరు లీడ్ చేయాలనే వాటిపై త్వరలోనే క్లారిటీ వస్తుందని నేతలు తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందనే అంశంపై చర్చించేందుకు తమిళనాడు రాజధాని చెన్నైలో అధికార పార్టీ అయిన డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది.
డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా బలహీనపరుస్తోందని ఈ ప్రక్రియ జరగాలంటే దక్షిణాదికి లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది, బీజేపీ జనాభా విధానాన్ని కొనసాగిస్తోంది. డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపుగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయం తీసుకుని, నియోజకవర్గాల పునర్ విభజన చేపట్టాలి. దేశమంటే అన్ని రాష్ట్రాల కలయిక. నియోజకవర్గాల పెంపుపై మన అభిప్రాయాలను పంచుకోవాలి.. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి. నా అభిప్రాయాలను మీతో పంచుకుంటున్నా డీలిమిటేషన్ పై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు రేవంత్ రెడ్డి. 1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి జీడీపీ, తలసరి ఆదాయం వేగంగా ఉద్యోగాల కల్పన మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.
ఈ సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష సమావేశం చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి.
పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం కూడా తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతి లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు తగ్గుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ కొత్త పరిణామాలతో సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం'' అని సిఎం స్టాలిన్ వ్యాఖ్యానించారు.తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. ''జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణ భారత రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించలేదు సరికదా, ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డాం'' అని అన్నారు.చెన్నై వేదికగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు.
తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పంజాబ్, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భగవంత్ మాన్, పినరయి విజయన్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంతకుముందు కూడా చెప్పారు. అయితే ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ తరపున ఏ పార్టీ రాకపోవడం గమనార్హం. అధికారంలోని టిడిపి, జనసేన పార్టీలు బిజేపీతో కూటమిలో ఉండగా.. రాష్ట్ర అధికారాల కోసం వైసీపీ కూడా హాజరుకాకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు ఈ సమావేశంపై బిజేపీ విమర్శలు చేసింది. నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నారని బిజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ ఆరోపించారు. కావేరీ జలాలు, ఇతర కీలక అంశాలపై ఇలాంటి అఖిలపక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించట్లేదని ఆమె ప్రశ్నించారు.

## బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..?

**మోతాదు మించకూడదు..**
బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

**పొట్టలోని అసౌకర్యానికి..**
కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

**శిరోజాలు, చర్మానికి..**
బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య చాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.

# జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు...

**ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు.**



గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది.ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందా రు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా.వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు.గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మర ణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.
అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు

**2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి.ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మారింది. నక్సల్‌స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు.**

పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం.మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తు న అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకు రావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టిపెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి. ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది.
గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మారింది. నక్సల్‌స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్ఎఫ్, డీఆర్జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉన్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉదయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

## ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?



పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమా ర్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కు ప్పకూలిన వ్యవస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము గాడిలో పెడుతున్నామన్నారు. శు క్రవారం రాత్రి శాసనసభలో బడ్జెట్‌పై చ ర్చ ముగింపు సందర్భం గా భట్టి రెండు గంటలపాటు చేసిన ప్రసంగంలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. బడ్జెట్ పై చర్చలో ప్రధాన ప్రతిపక్షం తరపున హరీష్ రావు లేవనెత్తిన ప్రతి అంశానికి ఆయన సవివరంగా వివరణ ఇస్తూ గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉ న్న తేడాను ఎత్తి చూపారు. పదేళ్లలో 16 లక్షల 770 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టి వ్యవస్థలను విధ్వంసం చేసి, ఆర్థిక అరాచకం సృష్టించారని భట్టి విక్రమార్క మండిపడ్డా రు. ఇటువం టి వాళ్లు బుద్ధి మాంద్యం గు రించి వ్యాఖ్యానాలు చేస్తారా? అని మా జీ మంత్రి హరీశ్‌రావుపై భట్టి ధ్వజమెత్తారు. అడ్డగోలుగా బడ్జెట్‌ను పెంచకుండా దుబా రా ఖర్చులు తగ్గించామన్నారు. బట్జెట్‌లో చేయగలిగినవే పెట్టామని, చెప్పిందే చేశామని, చేయాల్సినవి ఈ ఏడాదిలోనే చేసి చూపించాన్నారు.వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని భట్టి స్ప ష్టం చేశారు. మీ హయాంలో మాదిరిగా బడ్జెట్‌లో ప్రతిపాదించిన వాటిని స గానికి పైగా వదిలేయమన్నారు. బిఆర్ఎస్ హ యాంలో201415 మొదలుకుని 2023 24 ఆర్థిక సంవత్సరం వరకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వాస్తవంగా ఖర్చు చేసిన లెక్కలతో సహా ఉదహరణలను భట్టి సభ ముందు ఉంచారు. బిఆర్ఎస్ హ యాంలో చాలా వరకు బడ్జెట్ ఖర్చుపెట్టలేదని, జిఎస్‌టి వృద్ధి రేటు 8.4 శాతం ఉం టే తమ హయాంలో 12.3 శాతంగా ఉం దని పేర్కొన్నారు. జాతీయ వృద్ధి 11.1 శాతం ఉంటే రాష్ట్ర వృద్ధిని 12.1 శాతానికి తీసుకెళ్లింది తమ హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు. 201516లో 15 శాతం నిధులు ఖర్చు చేయలేదని, 2016 17లో 6 శాతం నిధులు ఖర్చు చేయలేద ని వెల్లడించారు. ఇక 2017 18లో 19 శాతం నిధులు ఖర్చు చేయలేదని, అదే వి ధంగా 201819లో 22 శాతం నిధులు ఖర్చు చేయలేదని పేర్కొన్నారు.2022 23, 2023 24లో 20 శాతం నిధులు ఖర్చు చేయలేదని వివరించారు. ఈ అంశాన్ని కాగ్ స్పష్టంగా పేర్కొందని భట్టి సభకు చూపించారు. మీ లాగే బడ్జెట్ ను పెంచుకుంటూ పోతే ప్రస్తుత బడ్జెట్ 4 లక్షల 18 కోట్లు దాటేదన్నారు. గత ప్రభుత్వంలా అడ్డగోలుగా బడ్జెట్ ను పెంచలేదని, 4.7 శాతమే బడ్జెట్ పెంచామని, అందుకే బడ్జెట్‌ను 3.04 లక్షల కోట్లకు కుదించామన్నారు. .అందుకే చేయగలిగినవే బడ్జెట్‌లో పెట్టామని, వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమ ఏడాది మూడు నెలల పాలనలో వచ్చిన ఆదాయం 2లక్షల 80 వేల 603 కోట్లు కాగా అందులో ఉద్యోగుల జీతాలకు రూ. 77 వేల కోట్లు, అప్పులకు 88 వేల కోట్ల వడ్డీలు కట్టామని పేర్కొన్నారు. ఇతరత్రా పథకాలకు లక్షా 34 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మొత్తంగా రూ.2లక్షల 99వేల414 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మీరు చెప్పుకునే ఘనత ఒక్క కాళేశ్వరం ఒక్కటేనని పేర్కొంటూనే ఆ కాళేశ్వరం ఎట్లుందో మనందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. క్రమశిక్షణ లేకనే అడ్డగోలుగా ఖర్చు చేసింది మీరేనని బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిమాంద్యం మందగించిందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బాష పట్లస్ పద్ధతి మార్చుకోవాలని, మీ మాదిరిగా నోరు జారమని దుయ్యబట్టారు. సిఎం రేవంత్ నాయకత్వంలో యావత్ మంత్రివర్గం కూర్చుని బడ్జెట్ ఆశలపల్లకీలో ఉండకూడదని, ఎవరేమనుకున్నా ప్రజలకు మనం వాస్తవాలు చెప్పాలని, ఆ వాస్తవాలకనుగుణంగా తెలంగాణకు పునాదులు వేద్దామన్నారు. పది సంవత్సరాల వరకు ఇప్పటివరకు ఆ గ్యాప్ ఎంత ఉందనేది అర్థమవుతోందన్నారు.
హరీశ్‌రావు 10 సంవత్సరాలు మంత్రిగా చేశారని, కొద్ది రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా చేశారని గుర్తు చేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపించి తెలంగాణ అభివృద్ధి గురించి వీసమెత్తు ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకు విక్రయం జరుగుతూ ఉండేది. ఒక్క ఇసుకలోనే 30 వేల టన్నుల ఇసుక 70 వేల టన్నులకు పెరిగిందన్నారు. రోజుకు కోటిన్నర వచ్చే ఆదాయం నేడు మూడు కోట్లకు పెరిగిందని, సంవత్సరానికి రూ.6౦౦ కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయామని వెల్లడించారు. ఏడాది మొత్తంగా రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఖజానానికి రావాల్సింది ఎక్కడికి పోయిందో చెప్పాలని కోరారు. ఇసుక మాఫియాని పూర్తిగా కట్టడి చేశామని, రాష్ట్రంలో ఉన్న అన్ని మాఫియాలను కట్టడి చేస్తామని అన్నారు. సహజ వనరులు ప్రతీదీ ఈ రాష్ట్ర ఖజానాకు జమ కావాల్సిందేనని స్పష్టం చేశారు. రుణమాఫీ పేరు మీద అదనంగా రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టాం. రూ.57,946 ఉద్యోగాలు ఇచ్చాం. ఇంటికో ఉద్యోగం అన్నారు. ఇచ్చారా? అని నిలదీశారు. మేమె ప్పుడు అడ్డగోలుగా మాట్లాడలేదు. మేము పడ్డ అవమానాలు ఇంకెవరూ పడి ఉండరు. సిఎల్‌పి బృందంగా భద్రాచలం బయల్దేరితే అడవుల్లో అర్ధరాత్రి శాసనసభ్యులను వదిలేసింది మీరు కాదా .. ప్రజాస్వామ్య బద్ధంగా ఒక్కరోజైనా మీరు నడుచుకున్నారా అని ప్రశ్నించారు. వీరు నిర్బంధం గురించి మాట్లాడే నైతిక అర్హత మీకెక్కడిది అని ప్రశ్నించారు. ఇక కృష్ణా జలాల గురించి మాట్లాడారు.శ్రీశైలం, జూరాల మధ్య రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతూ ఉన్నారని, ప్రతిపక్షంలో ఉండి మేం ఆపడానికి ప్రయత్నిస్తే మమ్మల్ని అనాడు అరెస్ట్ చేసిన మీరే ఇప్పుడు కృష్ణా జలాలపై పెడబొబ్బలు పెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నుంచి అక్రమంగా దోచుకువెళుతున్న నీటిని నిలుపుదల చేయడానికి సుప్రీంకోర్టు దాకా వెళ్లి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాంటిది మీరే ఇప్పుడు వాటిపై మాట్లాడుతుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయకపోగా ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడిని బర్తరఫ్ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రజలను ఆశల్లో ఉంచి గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు తన సమాధానం సవివరంగా ఉండడంతో ఇక క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని భట్టి ప్రకటించగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించారు. కాగా శాసనమండలిలో సైతం రిప్లై ఇచ్చిన అనంతరం వాయిదా వేశారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం




**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ నారాపల్లి ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తిచేయాలని చెంగిచర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు CPI(M) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై పాదయాత్ర ప్రారంభించి. ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. ఉప్పల్ నారాపల్లి (మేడిపల్లి) ఫ్లైఓవర్ పనులు 2018 జూలైలో ప్రారంభించారు. 2020 జూలై నాటికి పూర్తి చేయాలి. కాని ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కేవలం 40శాతం పనులే పూర్తయ్యాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తికాక ప్రజలు, వాహన దారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే పనులు పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి నిర్వహించిన పాదయాత్రను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హైదరాబాద్ భూపాలపట్నం 163 జాతీయ రహదారి మీద హైదరాబాద్ వరంగల్ మధ్య వాహనాల రద్దీ బాగా పెరిగి ఉప్పల్ సమీపంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దీంతో దిగువన 150 మీటర్ల సర్వీసు రోడ్డు నిర్మిస్తూ, ఘట్కేసర్ వైపు వెళ్ళే వాహనాలకు నిరాటంక ప్రయాణానికి వీలు కల్పించేలా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని 2017లో ప్రతిపాదించారు. ఉప్పల్ కూడలి నుండి నారాపల్లి (మేడిపల్లి) వరకు 6.2కి.మీ. నిడివిలో 45 మీటర్ల వెడల్పు ఉండే ఆరు లైన్ల ఫ్లైవర్కు డిజైన్ చేశారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 11.5 కి. మీ నిడివితో నిర్మించిన పివి నర్సింహారావు ఎక్స్ప్రెస్వే తర్వాత ఇదే పెద్ద ఫ్లైఓవర్. 2018 జూలైలో ప్రారంభించిన పనులను 2020 జూలై నాటికి పూర్తి చేయాలని అప్పట్లో నిర్ణయించారు. రూ.670 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని ప్రారంభించారు. నిర్మాణ సంస్థ ఏకంగా 25 శాతం తక్కువకు టెండర్ దక్కించుకుంది. నిర్మాణ సంస్థ 43 శాతం మాత్రమే పనులు చేసి ఆపేసింది.

అసంపూర్తి పనులతో ఆ మార్గంలో వాహనదారులకు ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఏడేళ్ళుగా వాహనదారులు ఆ ప్రాంతాన్ని దాటేందుకు నానా అవస్థలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరుగుచున్నాయి. దుమ్ము, గుంతల రోడ్లతో అనారోగ్యాలపాలవుతున్నారు.ఎందుకీ ఆలస్యం? కారకులెవరు?: జాతీయ రహదారులు, ఎలివేటెడ్ కారిడార్స్ నిర్మాణం,వ్యయం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. నిర్మాణ సంస్థ తక్కువకు టెండర్ దక్కించుకుని,ఆర్థిక ఇబ్బందులతో 43 శాతం పనులే పూర్తిచేసి ఆపి సంవత్సరాలు గడుస్తున్నా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు. ఈ ప్రాజెక్టు పరిధిలోని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపికి చెందినవారే. ఎందుకీ నిర్లక్ష్యం. ప్రయాణికుల అవస్థలు పట్టవా? తమ రాజకీయ లబ్ధికోసం ఉండే ధ్యాస రాష్ట్ర అభివృద్ధిపై ఉండదా? తెలంగాణ నుండి 8 మంది ఎంపిలు ఉండి కూడా తెలంగాణ పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపట్ల ఎందుకు మౌనంగా ఉంటున్నారు? తమ బాధ్యత ఏమీ లేదన్నట్లు, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు హడావిడిగా చేతులు దులుపుకుంటూ అలసత్వానికి కారణం నిర్మాణ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం అని వారిపై పెనాల్టివేస్తున్నట్టుగా ప్రకటిస్తున్నారు. ఇది తమ బాధ్యతారాహిత్యాన్ని కప్పి పుచ్చుకోవడమే.

సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, స్థానిక ఎంపి ఈటెల రాజేందర్ ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుంది. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై సానుభూతి తప్ప... పనులు మాత్రం చేయట్లేదని హెచ్చరించారు... బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఫ్లైఓవర్ గురించి ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు... ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు డిజి నరసింహారావు మాట్లాడుతూ.. గతంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎంపీగా 5 సంవత్సరాలు ఉన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు.

ఈ ప్రాంత అభివృద్ధికి, ప్రయాణికుల అవస్థలను రూపుమాపేందుకు ఫ్లైఓవర్ పనులు సత్వరం పూర్తయ్యేలా చూడాలని కోరుచున్నాము. 2024 ఆగష్టులో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ఈటెల రాజేందర్ తో కలిసి ఉప్పల్ ఫ్లైఓవర్ ప్రాజెక్టు పర్యటించినపుడు 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాము, 18 నెలల్లో ప్రాజెక్టు పూర్తిచేస్తామని ప్రకటించారు. ఇప్పటికీ అతిగతీ లేదు. పనులు ప్రారంభంకాలేదు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, నిర్మాణ సంస్థపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టు సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉప్పల్ నారాపల్లి (మేడిపల్లి) ఫ్లై ఓవర్ పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే,చంద్రశేఖర్, కోమటి రవి, ఎం. వినోద, ఎర్ర అశోక్, జి. శ్రీనివాసులు,రాజశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకన్న, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేష్, సబితా, లక్ష్మణ్, సిపిఎం నాయకులు చింతల యాదయ్య, శ్రీమన్నారాయణ, మేడిపల్లి మండల కార్యదర్శి సృజన, శారద తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైనేజీ పనులను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, BRS పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే పార్కు అభివృద్ధి చేస్తా..



**జయభేరి, ఎల్బీనగర్ :**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకానంద పార్కును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్కులో వాకర్స్ మాట్లాడుతూ.. పార్కులో చెత్తచెదారాలు పేరుకుపోయాయని, వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని, ఓపెన్ జిమ్ పరికరాలు సరిగ్గా ఉపయోగంలో లేవని, మూత్రశాల ఉపయోగం లో లేవని వాకర్స్ కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో పార్కును సందర్శించి వెంటనే చెత్త కుప్పలను తొలగించాలని, ఓపెన్ జిమ్ పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని, మూత్రశాలలో ఉపయోగంలో తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. అతి త్వరలోనే పార్కు అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, రాజేష్ మరియు పార్క్ వాకర్లు సభ్యులు తదితరులు ఉన్నారు.

## లక్ష్మాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ఫేర్ కార్యక్రమం

- విజ్ఞాన ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు
- విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన : వర్కింగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి జగన్నాథం




**జయభేరి, మర్చి 22:**

మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్నారెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పలు విజ్ఞాన ప్రదర్శనలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బండి జగన్నాథం హాజరయ్యారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో చక్కటి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 2000 వేల రూపాయలను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీయవచ్చునన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన పాఠశాల అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు. పాఠశాల అభివృద్ధికి అటు దాతలు, మరియు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## అలియాబాద్, మజీద్ పూర్ మధ్యలో గేటు ఏర్పాటుపై స్థానికుల అభ్యంతరం

- గేటును తొలగించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పణ



**జయభేరి, మర్చి 22:**

శామీర్ పేట్ మండలం అలియాబాద్ నుండి మజీద్ పూర్ గ్రామానికి వెళ్లే నక్ష రహదారిని కొందరు ఆక్రమించి గేటును ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ గేటును తొలగించాలని కోరుతూ మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు కబ్జా చేసి రోడ్డును నిర్వీర్యం చేసి గేటును ఏర్పాటు చేశారని, అయితే ఈ గేటును ఏర్పాటు చేయడం వల్ల హెచ్ బి ఎల్ కంపెనీకి వెల్లే కార్మికులకు సులువుగా ఉంటుందని చెప్పడంతో దీనిపై ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి స్థానిక తహశీల్దార్ యాదగిరిరెడ్డితో ఫోన్ లో మట్లాడి గేటును తొలగించాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్, మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గోపి, వెంకటేష్,డైరెక్టర్ మహేందర్ రెడ్డి, నాయకులు మధుసుదర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేపటి చైతన్య యాత్రను విజయవంతం చేద్దాం

- ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రవీందర్

**జయభేరి, హసన్ పర్తి, మార్చి 22:**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని జయశంకర్ పార్కు వద్ద జరుగబోయే ఉద్యమకారుల చైతన్య యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్ ఒక పత్రిక ప్రకటలో పిలుపు నిచ్చారు. జిల్లాలో ఉన్నటువంటి మలి దశ ఉద్యమకారులు, ఉద్యమాల పోరుగడ్డ కాకతీయ యూనివర్సిటి ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా తమ హక్కుల కోసం తప్పకుండా హాజరకావాలని రవీందర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి, ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్, గుర్తింపు కార్డు, ఉచిత బస్ పాస్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ చిలువేరు రమేష్, హసన్ పర్తి మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు తొడేటి బాబు, ప్రధానకార్యదర్శి నాగరాజు, జిల్లా మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్, జిల్లా అధికార ప్రతినిధి పబ్బు రాజేందర్, జిల్లా నాయకులు ప్రభాకర్, భిక్షపతి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్ మీద యాక్సిడెంట్

**జయభేరి, హైదరాబాద్:**

గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ద్విచక్ర వాహనం డబల్ డెక్కర్ బస్ చక్రాల కింద పడింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరికి గాయాలు అయ్యాయి. చెల్లిని పదవ తరగతి ఎగ్జామ్ రాయించి అన్న బైకు మీద గచ్చిబౌలి నుండి లింగంపల్లి వైపు తీసుకుని వెళుతున్నాడు. చెల్లెల్లు మృతి చెందింది. అన్న కు గాయాలు అయ్యాయి. మృతురాలు ప్రభాతి ఛత్రియ (16), అన్న సుమన్ ఛత్రియ ఇద్దరూ టీఎన్జీవో కాలనీ లో నివాసం వుంటున్నారు. గచ్చిబౌలి లో ఎగ్జామ్ రాసి వెళ్ళుతుండగా ప్రమాదం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ

**జయభేరి, మేడ్చల్ :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ పరిధి లోని నాగారం చౌరస్తా నుండి దమ్మైగూడ మున్సిపాలిటీ రాజీవ గాంధీ విగ్రహం వరకు నాగారం మున్సిపాలిటీ, దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హమిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు.



ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు, కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత, నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, దమ్మైగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, దమ్మైగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, నాగారం, దమ్మైగూడ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, అఖిలేష్, కీసర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, నాగారం, దమ్మైగూడ మున్సిపాలిటీ, మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్, మైనారిటీ సెల్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్టపరిహారం ఇవ్వాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**జయభేరి, వరంగల్, మార్చ్ 22 :**

గొర్రెల షెడ్ ను అతి కిరాతకంగా కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్ట పరిహారం ఇవ్వాలె బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు భాధితులను పరామర్శించి మాట్లాడారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ చింతల్ గ్రౌండ్ ప్రాంతంలో నిన్న రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు అక్కడే ఉన్నటువంటి గొర్రెల షెడ్డును అతి కిరాతకంగా కాల్చి వేయడం జరిగింది, దానిలో సుమారుగా 400 పైచిలుకు గొర్రెలు కాలి బూడిద అయినాయి, సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్నికి ఆహుదైన గొర్రెల షెడ్డును పరిశీలించి, భాధితులను పరామర్శించి ఈ సంఘటన వెనుక ఎవరున్నారు. వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వం వీరికి అండగా



నిలవాలని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ ఎలాబోయిన చంద్ర మోహన్, డివిజన్అధ్యక్షులు అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు ఇనుముల అరుణ్, అమర్ గౌడ్, వేల్పుల నందు, తాళ్లపల్లి రమేష్, ప్రసాద్, రాజు, షాయబ్ షేక్, స్థానిక నాయకులు కొప్పుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## గంగునాయుడుపాలెంలో దొంగతనాలని అరికట్టాలి

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం, నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గంగు నాయుడు పాలెం గ్రామంలో దొంగల చోరీలు ఎక్కువ్వాతున్నాయని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవ్వుతున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన చెందిన, కే కృష్ణ నాయుడు నివాసంలో ఇంట్లో ఆరుబయట ఉన్న నాటు కోడి పుంజులు,కోడి పుంజులు చోరీ చేయడం జరిగిందిని అలాగే ఇంటిలోఉన్నగ్యాస్బండ్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగాలించారాని ఆ చోరికి పాల్పడిన వ్యక్తులు లోకల్ పంచాయతీకి సంబంధించిన వ్యక్తుల లేక బయట ప్రాంతాల నుండి వస్తున్న వ్యక్తులని అనుమానంతో ఈ విషయాన్ని పరవాడ పోలీస్ శాఖ వారికి,100 కూడా కాల్ చేశామని వెంటనే పోలీస్ శాఖ వారు ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని గ్రామంలో రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన కృష్ణంనాయుడు కోరారు.

## వంటిమామిడిలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం


- భారి గజమాలతో సత్కరించిన ముదిరాజులు



✍ జయభేరి, గజ్వేల్, మర్చి 22 :

సిద్దిపేట జిల్లా సరిహద్దు వంటిమామిడిలో శనివారం ఎమ్మెల్సీ కవితకు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని గజమాలతోసత్కరించగా, వాహనాల కాన్వాయ్ తోకొమురవెల్లి మల్లన్నక్షేత్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజుల సమస్యలను శాసనమండలిలో లేవనెత్తడం పట్ల ముదిరాజులు ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీడీ నుండి ఏ కు రిజర్వేషన్ మార్చే వరకు తమకు మద్దతుగా నిలవాలని, చెరువులు కుంటలపై పూర్తి హక్కులు కల్పించే వరకు అండగా నిలవాలని, చేపల పెంపకానికి ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని ఆకాంక్షించారు. ముదిరాజులు ఎప్పుడూ ఎమ్మెల్సీ కవితకు రుణపడి ఉంటామని వివరించారు.

## పెద్దగట్టు రామాలయం ప్రహరీ నిర్మాణంకు విరాళం



✍ జయభేరి, పీ ఏ పల్లి :

పీ ఏ పల్లి మండలం పెద్దగట్టు మారుమూల గ్రామం లో కోదండ రామాలయం ప్రహరీ గోడ నిర్మాణం పనులకు పెద్దగట్టు మాజీ సర్పంచ్ నరేంద్ర కు 10 000 రూపాయల విరాళం కున్రెడ్డి రాజశేఖరరెడ్డి ఇవ్వడం జరిగింది. మాజీ సర్పంచ్ నరేందర్ రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసినారు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ అభినందనలు తెలియజేసినారు. మాజీ సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఎవరు ఏ విధంగా సహాయం అడిగిన రాజశేఖర్ రెడ్డి ఏదో విధంగా సహాయం చేస్తున్నాడని తెలియజేసినారు. కార్యక్రమములో పెద్దగట్టు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనాడం జరిగింది.

## ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేస్తోంది



✍ జయభేరి, డిండి :

ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేస్తోందని డిండి మండల BRSV అధ్యక్షులు గుర్రం సురేష్ నేత అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శనివారం విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని చెప్పారు. ప్రభుత్వం నిర్బంధన పాలన చేస్తూ ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వార్డు మెంబర్ కానీ ప్రతాప్ రెడ్డికి వందల కోట్లు ఎక్కడివి..?

- పాపపు సొమ్ముతోనె... రాజకీయం లేకుండా అయ్యింది..
- వందల కోట్లు దండుకున్న ప్రతాప్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని విమర్శించే నైతికత నీకెక్కడిది...?
- కెసిఆర్, హరీష్ రావు కుట్రలో పావుగా మారిన ప్రతాప్ రెడ్డి
- మల్లన్న సాగర్ నిర్వాసితుల ఉసురు తగలక మానదు
- పాపపు సొమ్ము కోసం కెసిఆర్ కు చెంచాగా మారిన ప్రతాప్ రెడ్డి
- కెసిఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపేందుకే గవర్నర్ కు వినతి పత్రం
- నర్సారెడ్డి పోరుబాటతో అవినీతి, అక్రమాలు బయటపడతాయని భయం పట్టుకుంది
- కెసిఆర్ స్పందించకుంటే..
- నిర్వాసిత గ్రామాల ప్రజలతో కలిసి చలో బూర్గుపల్లి, చలో సిద్దిపేట, చలో ఎర్రవల్లి చేపడతాం



✍ జయభేరి, గజ్వేల్, మర్చి 22 :

పేదల పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించిన ప్రతాప్ రెడ్డి తన ఆస్తులు కాపాడుకునేందుకే కెసిఆర్, హరీష్ రావులకు చెంచాగా మారి గులాంగిరి చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కుకునూర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేపట్టిన పోరుబాటతో కెసిఆర్, హరీష్ రావుల అక్రమాలు బయట పడుతుండడంతో జీర్ణించుకోలేక పోతుండగా, నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు సిగ్గు రాలేదని విమర్శించారు. ముఖ్యంగా టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యేలను మద్యం మత్తులో ముంచి నిలువునా దోపిడీ చేయగా, నీ బోరు బండ్ల వ్యవహారం, రియల్ ఎస్టేట్ దోపిడి, అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలను గజ్వేల్ ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఎద్దేవా చేశారు. అయితే నర్సారెడ్డి రాజకీయ ప్రవేశంతో వందకు పైగా ఉన్న పచ్చటి పంట పొలాలను కోల్పోగా, ఆయనను విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రాజకీయ స్వార్థం, కుట్రలకు నర్సారెడ్డి బలి కాగా, బిఆర్ఎస్ ద్వారా వచ్చిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవిని తృణప్రాయంగా వదిలినట్లు స్పష్టం చేశారు. నాటి నుండి నేటి వరకు నమ్మిన వారిని నట్టేట ముంచడం నీకు వెన్నతో పెట్టిన విద్య కాగా, ఆర్డిసి చైర్మన్ పదవితో ప్రతినెల వచ్చే రూ 3 లక్షల జీతభత్యాలు, ఇతర అలవెన్సులు వదులుకున్నది నిజం కాదా? అని నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే తమ పార్టీలోకి ఫిరాయించేందుకు నువ్వు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఇక కెసిఆర్, హరీష్ దొరల చేతుల్లో బందీగా, కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించగా, వారి ఉసురు తగిలి మాడి మసైపోక తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన బాధితులు నిన్ను, నీ తాబేదార్ కెసిఆర్ ను త్వరలోనే తన్ని తరిమేయడం ఖాయమని జోస్యం చెప్పారు. ముఖ్యంగా నిర్వాసితులకు అరచేతిలో వైకుంఠం చూపి నిండా ముంచిన కెసిఆర్, హరీష్ రావులు వారి పక్షాన పోరాటం చేయాలని, వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని, కెసిఆర్ ఫాంహౌజ్ వీడాలనే డిమాండ్ తోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంతో సంబంధం లేని కెసిఆర్, హరీష్ రావుల విష కౌగిలిలో బందీ అయి నీతిమాలిన రాజకీయాలు చేస్తావో...? లేకుంటే సర్వం కోల్పోయిన అమాయక గజ్వేల్ ప్రజల కోసం పోరాటం చేస్తావో నువ్వే తేల్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకో... లేనిపక్షంలో నిర్వాసిత గ్రామాల ప్రజలతో కలిసి చలో బూరుగుపల్లి, చలో సిద్ధిపేట, చలో ఎర్రవల్లి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, డాక్టర్ వహీద్, నాయకులు గుంటుకు శ్రీను, అమరేందర్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీను, నేత నాగరాజ్, బాలు, అరుణ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ గా అధికారంలోకి వస్తాం..

- తెలంగాణ ప్రజల పరిస్థితి కత్తి ఒకరి దగ్గర ఉంటే యుద్ధం ఇంకోరితో చేయమన్నట్టు ఉంది
- 200 కిలోమీటర్లు పాదయాత్రగా బయలుదేరిన కోరు కంటి చందర్ కు ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోర్ కంటి చందర్ ముఖ్య నేతలతో భేటీ.

✍ జయభేరి, మార్కుక్, మర్చి 22 :



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఆసక్తికర వ్యాకలు చేశారు.రాబోయే రోజుల్లో అధికారం బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని కెసిఆర్ వ్యాఖ్యానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సింగిల్ గా అధికారంలో వస్తాం అని తెలిపారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పార్టీలు మరి వారి విలువలను వారే తీసుకున్నారని తెలిపారు.అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణాని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.పదేళ్లు తెలంగాణలో ఎటువంటి ఇబ్బందులు తావు లేకుండా సాగిందన్నారు. 15 నెలల వ్యవధిలోనే సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందన్నారు.ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని కొనియాడారు.రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అని నీళ్ల కోసం నియోజకవర్గంలో ఇబ్బందులు ఉంటే తాను అసెంబ్లీలో ఉంటున్నాడని తెలిపారు. ప్రజల సమస్యలు తెలిసిన కోరుకంటి చందర్ 200 కిలోమీటర్ల పాదయాత్ర చేసి తన దగ్గరికి వచ్చారని చెప్పారు. తెలంగాణకి ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసిందిని ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదున్నారు.బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారని చెప్పారు.ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదుని అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలి సూచించారు.తెలంగాణ హక్కుల కోసం పోరాడాలిని కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది హెగ్దేవా చేశారు.కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదుని ఓటు వేసిన ప్రజలు తిట్టుకుంటున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బియర్ఎస్ ది అన్నారు.



## మూల స్వయంవరాన్ని సురక్షిత మైన ప్రాంతానికి తరలించండి

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం కలపాక పంచాయతీ మూల స్వయంవరం గ్రామాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు వృద్ధులు గ్రామంలో ఎన్టిపిసి కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మూల స్వయంవరం గ్రామం అత్యంత కాలుష్య కారకమైన గ్రామంగా ఉందని వెంటనే తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కిడ్నీ, చర్మ సంబంధిత, కంటి, ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్ వంటి వ్యాధులతో తీవ్రమైన కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని కూటమి ప్రపంచం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాన్ని తరలించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. నివాసముంటని ఇండ్లు కూడా ఈ ఉప్పునీటి వలన పై కప్పులు పడిపోతున్నాయని ఇల్లులు నివాస యోగ్యం కాకుండా తయారవుతున్నాయని వ్యవసాయం పడడం లేదని మంచినీరు దొరకడం లేదని ప్రజలు తెలియజేస్తుంటే గుండె తరుక్కుపోతుందని ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఆదిలక్ష్మి, పార్వతమ్మ, పద్మ, అప్పల నరసమ్మ, గని శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం మరోసారి వస్తే పంచభూతాలను దోచేవారే...!

- రాష్ట్ర ప్రజలు విజ్ఞులు... అందుకే వారికి తగిన బుద్ధి చెప్పారు
- కెసిఆర్, హరీష్ రావుల అవినీతి, అక్రమాలపైనే నా పోరాటం
- కెసిఆర్ ను భర్త రఫ్ చేయాలని గవర్నర్ కు వినతి పత్రం అందజేస్తాం



✍ జయభేరి, వర్గల్, మర్చి 22 :

రాష్ట్రంలో ఇసుక, మట్టి, నీటి దోపిడీ చేసిన కేసీఆర్ కుటుంబం మరోసారి రాష్ట్రంలో అధికారం చేపడితే పంచభూతాలను కూడా దోచేసేవారని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పోరుబాట పాదయాత్రలో భాగంగా శనివారం గౌరారంలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన ప్రసంగించారు. కెసిఆర్ ను బర్తరఫ్ చేయాలని ఇప్పటికే కోర్టులో కొందరు ప్రజా ప్రయోజన వాజ్యం వేయగా, భయంతోనే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లినట్లు ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేగా జీతభత్యాలు పొందడం భావ్యం కాదని విమర్శించారు. కెసిఆర్ కుటుంబ అవినీతి, అక్రమాలపైనే తన పోరాటం కాగా, నమ్మించి నట్టేట ముంచిన కెసిఆర్ ను నిర్వాసిత గ్రామాల ప్రజలు నిలదీయాలని కోరారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయి అనాథలుగా మారిన బాధితులను ఆదుకోవాల్సిన కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితం కావడం దురదృష్టకరమని, సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాయడం కాకుండా దమ్ముంటే అసెంబ్లీలో నిర్వాసిత గ్రామాల ప్రజల ఇబ్బందులు, సమస్యలను లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అయితే అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతో ఆ అంశాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. చైతన్యం కలిగిన గజ్వేల్ ప్రజలు ఇక్కడి దొరలను తరిమేయగా, మళ్లీ గడీల రాజ్యం తెచ్చేందుకు ఇక్కడి కొందరు నేతలు కెసిఆర్ కుటుంబానికి తాబేదార్లుగా మారినట్లు ఆరోపించారు. ముఖ్యంగా గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షకు పైగా జీవోలు మాయం కాగా, వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టాలని సూచించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన కేసీఆర్ సర్కార్ అన్ని శాఖల్లోనూ అక్రమాలకు పాల్పడగా, ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్లు చెప్పారు. కెసిఆర్ లో మార్పు తేవాలని, గజ్వేల్ ప్రజల ఇబ్బందులు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని, గజ్వేల్ ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ తో పోరుబాట పాదయాత్ర చేపట్టి సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే అరెస్టు చేయాలని వినతి పత్రం

- ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని అరెస్టు చేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కలిసి ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు
- కేసు సరే..! అరెస్టు సంగతేంది



✍ జయభేరి, దేవరకొండ :

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి పైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిన విషయం అందరికి తెలిసిందే... కానీ ఇప్పటి వరకు అరెస్టుపై ఎలాంటి అప్డేట్స్ లేవు. కేసు నమోదు అయినంక కూడా, అరెస్ట్ చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని గిరిజన సంఘాల నాయకులు రాష్ట్ర డిజిపి ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. గిరిజన మహిళా కార్పొరేటర్ పై గౌడ సామాజిక వర్గానికి చెందిన మధుయాష్కి గౌడ్ తో హనీమూన్ నడుస్తుంది అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వాదాస్పదమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ... అరెస్టు చేసి రిమాండ్ చేయని పరిస్థితి ఒకవైపు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాకు ఎలాంటి నోటీసులు, కేసుకు సంబంధించిన వివరాలు తెలియదని పలు ఛానల్లో ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నేను అన్న దాంట్లో తప్పే లేదని బుకాయించడం కొసమెరుపు సామాన్య ప్రజలకు ఒక న్యాయం... ఎమ్మెల్యేకు ఒక న్యాయమా... ఎందుకు అరెస్టు చేయరు అని గిరిజన సంఘాల ఆందోళన చేస్తున్నారు. అదే కామన్ మ్యాన్ అయితే ఇప్పటివరకు ఎప్పుడో అరెస్టు చేసేవారని గిరిజన సంఘాలు మండిపడుతున్నారు శనివారం నాడు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ వైస్ ప్రెసిడెంట్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మెంబర్ గణేష్ నాయక్, బంజారా యువ నాయకుడు రాజు రాథోడ్ లక్ష్మణ్ మహారాజ్ మరియు గిరిజన సంఘాల నాయకులు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి పైన ఫిర్యాదు చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ని కలిసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 22 :



రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. మరో వారంరోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖలో స్థితిగతులపై చర్చించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో రివ్యూ చేశారు. కేంద్రంలోని ఆయా శాఖల నుంచి రావాల్సిన నిధులు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి...సకాలంలో నిధులు విడుదల అయ్యేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నిధులు రావాల్సి ఉందని అధికారులు తెలపగా..... కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఆర్థిక సంవత్సరం ముగింపులోగా నిధులు తెచ్చుకోవాలని తెలిపారు. హైదరాబాద్ లోని సిఎం నివాసంలో జరిగిన ఈ రివ్యూకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.




# బెంగళూరుదే బోణీ

**కోల్‌కతాపై ఘనవిజయం**
**కోహ్లీ, సాల్ట్ విజృంభణ**
**రహానే, నరైన్ పోరాటం వృథా**

పేరుకు తగ్గట్టే ఐపీఎల్ 18కు అదిరిపోయే ఆరంభం! మ్యాచ్‌కు ముందు భయపెట్టిన వరుణుడు ఆట సమయానికి శాంతించినా ఇరు జట్ల బ్యాటర్లు పారించిన పరుగుల వరదలో క్రికెట్ అభిమానులు తడిసి ముద్దయ్యారు. బెంగళూరు బ్యాటర్లు ఆకలిగొన్న పులుల్లా కోల్‌కతా బౌలర్లపై విరుచుకుపడటంతో తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతాకు భంగపాటు తప్పలేదు. తాను క్రీజులో ఉన్నంతసేపు బంతిని బౌలర్ల చేతిలో కంటే బౌండరీ లైన్ అవలే ఎక్కువగా ఉంచిన సాల్ట్ వీరవిహారానికి తోడు పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ మరో క్లాసికల్ ఇన్నింగ్స్ తోడవడంతో కేకేఆర్‌పై ఆర్సీబీదే పైచేయి అయింది.
ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు తొలి మ్యాచ్‌లోనే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఝలక్ ఇచ్చింది. పరుగులు వరద పారిన ఈడెన్ గార్డెన్స్‌లో బెంగళూరు.. కోల్‌కతాను 7 వికెట్ల తేడాతో మట్టికరిపించి సీజన్‌ను ఘనంగా ఆరంభించింది. రన్‌మిషీన్ విరాట్ కోహ్లీ (36 బంతుల్లో 59 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ (31 బంతుల్లో 56, 9 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ రజత్ పాటిదార్ (34) వీరవిహారం చేయడంతో కేకేఆర్ నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ మరో 22 బంతులు మిగిలుండగానే దంచేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాను సారథి అజింక్యా రహానే (56), నరైన్ (44) ఆదుకున్నా మిడిలార్డర్ వైఫల్యంతో ఆ జట్టు 174/8 వద్దే ఆగిపోయింది. కృనాల్ (3/29), హెజిల్‌వుడ్ (2/22) ప్రత్యర్థిని కట్టడిచేశారు. కృనాల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.
ప్లేబోల్డ్! ఆర్సీబీ ట్యాగ్‌లైన్ ఇది. దీని అర్థమేంటో బెంగళూరు ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే సాల్ట్, కోహ్లీ ప్రత్యర్థులకు తమ ఆటతీరుతో చెప్పేశారు. ఈ ఓపెనింగ్ జోడీ దూకుడుతో కోల్‌కతా లక్ష్యం చిన్నబోయింది. తొలి పవర్ ప్లే లోనే ఆ జట్టు వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసిందంటే వాళ్ల దూకుడు ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. వైభవ్ అరోరా వేసిన మొదటి ఓవర్ తొలి బంతినే అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో బౌండరీకి తరలించిన అతడు.. పరుగుల వేటను ఘనంగా మొదలుపెట్టాడు. అతడే వేసిన మూడో ఓవర్లో 4, 6, 4తో విధ్వంసానికి శ్రీకారం చుట్టాడు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లో అయితే ఓ భారీ సిక్సర్‌తో పాటు మూడు బౌండరీలతో 21 పరుగులు రాబట్టాడు. సాల్ట్ విజృంభణతో మరో ఎండ్‌లో కోహ్లీ కూడా రెచ్చిపోయాడు. సాధారణంగా ప్రారంభంలో నెమ్మదిగా ఆడి తర్వాత విజృంభించే కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. స్పెన్సర్ జాన్సన్ 5వ ఓవర్లో లాంగాఫ్ మీదుగా తనదైన ట్రేడ్ మార్క్ సిక్సర్లతో అలరించాడు. 25 బంతుల్లోనే సాల్ట్ హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. ప్రమాదకరగా పరిణమిస్తున్న ఈ జోడీని ఎట్టకేలకు చక్రవర్తే 9వ ఓవర్లో విడదీయడంతో 95 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సాల్ట్ నిష్క్రమించే సమయానికి బెంగళూరు.. లక్ష్యంలో సగాన్ని పూర్తి చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. పడిక్కల్ (10) కూడా నిరాశపరిచినా రజత్, లివింగ్‌స్టన్ (5 బంతుల్లో 15 నాటౌట్) దూకుడుగా ఆడటంతో బెంగళూరు బోణీ కొట్టింది. కోల్‌కతా ఇన్నింగ్స్‌లో రహానే, ఓపెనర్ నరైన్ ఇన్నింగ్సే హైలైట్. ఈ ఇద్దరూ ఉన్నంతవరకూ కోల్‌కతా 10 రన్‌రేట్‌కు తగ్గకుండా పరుగులు రాబట్టింది. కానీ ఈ ద్వయం నిష్క్రమించిన తర్వాత మిడిలార్డర్ కుప్పకూలడంతో మోస్తరు స్కోరుకే పరిమితమైంది. డికాక్ (4).. హెజిల్‌వుడ్ వేసిన తొలి ఓవర్లో రెండో బంతినే బౌండరీకి తరలించాడు. కానీ అదే ఓవర్లో ఐదో బంతికి ఔట్ అయ్యాడు. 3 ఓవర్లకు కేకేఆర్ స్కోరు 9/1. కానీ పవర్ ప్లే ముగిసేసరికి అది 60/1గా నిలిచింది. సలామ్ వేసిన నాలుగో ఓవర్లో రహానే 4, 6, 6తో గేర్ మార్చాడు. కృనాల్ వేసిన మరుసటి ఓవర్లో నరైన్ కూడా 6, 4తో విజృంభించాడు. 25 బంతుల్లోనే రహానే.. అర్ధ సెంచరీని నమోదుచేశాడు. కోహ్లీ బౌలింగ్ వేయడమేంటి? అదీ ఐపీఎల్ ఫస్ట్ మ్యాచ్‌లో ఫస్ట్ ఓవర్! కానీ లీగ్ బ్రాడ్‌కాస్టర్ 'స్టార్' చేసిన తప్పిదమిది. బెంగళూరు బౌలింగ్ దాడిని హెజిల్‌వుడ్ ఆరంభించినా స్టార్ మాత్రం.. తొలి నాలుగు బంతులపాటు అతడి పేరును కోహ్లీగానే చూపించడంతో నెటిజన్లు ఆటాడుకున్నారు. సాఫీగా సాగుతున్న కేకేఆర్ ఇన్నింగ్స్ 10వ ఓవర్ నుంచి గాడి తప్పింది. రసిక్ వేసిన 10వ ఓవర్లో నరైన్.. జితేశ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కృనాల్ వరుస ఓవర్లలో కోల్‌కతాకు షాకులిచ్చాడు. అతడు వేసిన 11వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన రహానే.. రసిక్‌కు క్యాచ్ ఇచ్చాడు. కృనాల్ తన తర్వాతి ఓవర్లలో వెంకటేశ్ (6), రింకూ సింగ్ (12)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. సుయాశ్ 16వ ఓవర్లో ఆండ్రీ రస్సెల్ (4)నూ బౌల్డ్ చేయడంతో కేకేఆర్ కోలుకోలేకపోయింది.
కోల్‌కతా: 20 ఓవర్లలో 174/8 (రహానే 56, నరైన్ 44, కృనాల్ 3/29, హెజిల్‌వుడ్ 2/22)
బెంగళూరు: 16.2 ఓవర్లలో 177/3 (కోహ్లీ 59 నాటౌట్, సాల్ట్ 56, నరైన్ 1/27, వైభవ్ 1/42)



# అక్కడి కోపం.. ఇక్కడా?

**నేటి ఉరుకుల పరుగుల జీవితం.. మనిషికి ఊపిరాడకుండా చేస్తున్నది. ఆఫీస్ బాధ్యతల్లో, ఇంటి పనుల్లో 'ఒత్తిడి'.. మానసికంగా చిత్తు చేస్తున్నది. బాధితుల్లో కోపం, అసహనం కూడా అధికమవుతున్నది. దీని ప్రభావం ఇంట్లో ఉండే చిన్నారులపై పడుతున్నది. కోపంతో పిల్లలను విపరీతంగా కొడుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది. అయితే, ఇలాంటి ధోరణి.. పసివాళ్ల పై మరింత దుష్ప్రభావం చూపుతుంది.**

తమ తప్పు లేకున్నా.. తిట్లు, దెబ్బలు తినాల్సి రావడం వల్ల పిల్లల ఆత్మగౌరవం దెబ్బతింటుంది. ముఖ్యంగా, టీనేజీ పిల్లల్లో 'ఇగో' హర్ట్ అవుతుంది. దీర్ఘకాలంలో వారి మానసిక అభివృద్ధిపై దుష్ప్రభావం చూపుతుంది. ఇలాంటి పిల్లల్లో భవిష్యత్తులో ఆందోళన, నిరాశావాదం పెరుగుతుంది. అది మరింత ఎక్కువైతే.. చదువు మీద శ్రద్ధ తగ్గుతుంది. ఆరోగ్యం కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శం. ప్రతి విషయాన్నీ వారిని చూసే నేర్చుకుంటారు. తల్లిదండ్రులు తమతో క్రూరంగా ప్రవర్తిస్తే.. వారుకూడా హింసా మార్గాన్నే ఎంచుకునే ప్రమాదం ఉంటుంది. 'ప్రతి సమస్యకూ.. కొట్టడం, తిట్టడమే పరిష్కారం!' అనుకుంటారు. పెద్దయ్యాక హింసాత్మక ధోరణితోనే ప్రవర్తిస్తుంటారు. అదే.. తల్లిదండ్రులు శాంతంగా ఉంటే.. పిల్లలు కూడా అనుసరిస్తారు.
మీ ఆగ్రహావేశాలను పిల్లలపై చూపించడం వల్ల వారు తీవ్రమైన భయాందోళనకు గురవుతారు. మానసికంగానూ దెబ్బతింటారు. వారిలో ఉండే ఉత్సాహం నీరుగారిపోతుంది. తమ గురించి తామే తక్కువగా అంచనా వేసుకుంటారు. చదువులోనూ వెనకబడిపోతారు. కాబట్టి, కోపాన్ని, అసహనాన్ని తగ్గించుకోవడానికి వేరే మార్గాలను అన్వేషించాలి. యోగా, ధ్యానం లాంటివి అలవాటు చేసుకోవాలి. కోపం ఎక్కువైందని అనిపించినప్పుడు.. వెంటనే ఆ స్థితి నుంచి బయటపడేందుకు ప్రయత్నించండి. అక్కడే ఉండి కోపాన్ని పెంచుకోవడం, పిల్లలపై అరవడం కన్నా.. అక్కడినుంచి వెళ్లిపోవడమే మంచిది. టీవీ చూడటం, నచ్చిన పాటలు వినడం లాంటివి చేస్తే.. కొంచెం డైవర్ట్ అవుతారు. కోపం అదుపులోకి వస్తుంది.
ఇక చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను కొట్టడం, తిట్టడం చేసిన తర్వాతే.. తమ తప్పును గుర్తిస్తుంటారు. అలాంటి సందర్భాల్లో పిల్లలను దగ్గరికి తీసుకోవాలి. ఇలాంటి పరిస్థితి మళ్లీ రాదని వారికి హామీ ఇవ్వాలి. అవసరమైతే.. పిల్లలకు క్షమాపణలు చెప్పాలి.



# బరువు తగ్గాలనుకుంటున్నారా..?

బరువు తగ్గాలనుకునే వారికి సరైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మధ్యాహ్నం అన్నం తినకపోతే శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గిపోతాయని చాలా మంది భావిస్తారు. కానీ కొంత తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్ కలిగిన ఆహారాన్ని ఎంపిక చేసుకుంటే ఆకలి తక్కువగా ఉండి, బరువు తగ్గే ప్రయత్నాన్ని సులభతరం చేసుకోవచ్చు. ఇలా మధ్యాహ్న భోజనానికి బదులుగా తినదగిన కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఉప్మా : ఉప్మా తక్కువ క్యాలరీలతో ఉండటమే కాకుండా అధికంగా ఫైబర్‌ను అందిస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ వేగంగా జరిగి కొవ్వు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు తగ్గే ప్రాసెస్‌లో ఉన్నవారు ఉప్మాను కూరగాయలతో కలిపి తింటే ఆరోగ్యకరంగా ఉంటుంది. ఇది శరీరానికి తగిన శక్తిని అందించడంతో పాటు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.

బ్రౌన్ రైస్ : బ్రౌన్ రైస్‌లో ఉండే అధిక ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. ఇది తెల్ల బియ్యంతో పోలిస్తే ఎక్కువ పోషకాలు కలిగి ఉంటుంది. ప్రాసెస్డ్ ఫుడ్‌లకు బదులుగా బ్రౌన్ రైస్‌ను ఎంపిక చేసుకోవడం వల్ల బరువు తగ్గడం సులభమవుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలను కలిగి ఉండటంతో పాటు మధుమేహం ఉన్నవారికి కూడా మంచిది.

బార్లీ : బార్లీలో అధికంగా ఫైబర్, ప్రోటీన్ ఉంటాయి. ఇది పొట్ట నిండిన అనుభూతిని కలిగించి ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తుంది. బరువు తగ్గేందుకు బార్లీ ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని సూప్, ఉప్మా, రైస్ బదులుగా తీసుకోవచ్చు. ఇది డైజెస్టివ్ సిస్టమ్‌ను మెరుగుపరచడంతో పాటు, టాక్సిన్స్‌ను శరీరం నుంచి బయటికి పంపిస్తుంది.

ఓట్స్ : ఒక కప్పు ఓట్స్‌లో 7.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి శరీరంలోని కొవ్వును కరిగించేందుకు ఉపయోగపడుతుంది. ఓట్స్ తినడం వల్ల బరువు నియంత్రణ సులభంగా ఉంటుంది. పాలలో మరిగించి తాగినా కూరగాయలతో కలిపి ఉప్మాలా తయారు చేసుకున్నా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

పాలకూర సూప్ : పాలకూర సూప్ చాలా తక్కువ క్యాలరీలతో ఉంటుంది. అధికంగా ఫైబర్, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు కలిగి ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారు దీనిని మధ్యాహ్న భోజనానికి బదులుగా తీసుకుంటే పొట్ట నిండిన అనుభూతి కలుగుతుంది. పైగా ఇది జీర్ణక్రియను మెరుగుపరచి శరీరంలోని కొవ్వును కరిగించేందుకు సహాయపడుతుంది. రుచిని మెరుగుపర్చడానికి కొద్దిగా మిరియాల పొడి, జీలకర్ర వేసుకోవచ్చు.


బ్రోకోలీ రైస్ : వైట్ రైస్ తినడం వల్ల అధిక కార్బోహైడ్రేట్లు శరీరంలో నిల్వ ఉండి కొవ్వుగా మారతాయి. వాటిని తగ్గించాలంటే బ్రోకోలీ రైస్‌ను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. బ్రోకోలీ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో పాటు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రోకోలీ రైస్‌ను మసాలాలు, కూరగాయలతో కలిపి తింటే మరింత రుచిగా ఉంటుంది.


కాలీఫ్లవర్ రైస్ : కాలీఫ్లవర్ రైస్ కూడా బ్రోకోలీ రైస్‌లానే తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగి ఉంటుంది. ఇది అధిక పోషకాలతో కూడిన సాంప్రదాయ రైస్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఇందులో విటమిన్ C, K, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండటంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దీన్ని రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు తగ్గడం వేగవంతం అవుతుంది.

ఆహారాన్ని తెలివిగా ఎంచుకుంటే బరువు తగ్గడం సులభంగా మారుతుంది. మధ్యాహ్నం అన్నానికి బదులుగా ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకుంటే తక్కువ క్యాలరీలు శరీరానికి చేరుతాయి, అధిక ఫైబర్ వల్ల పొట్ట నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల రోజులో ఎక్కువ భోజనం చేయాలనే ఆకాంక్ష తగ్గి బరువు తగ్గే లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.

(NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)







# శ్రద్ధా.. చెట్టపట్టాల్!

తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేని బాలీవుడ్ బ్యూటీ.. శ్రద్ధా కపూర్. బీటౌన్‌లో విలక్షణ ప్రతినాయకుడిగా పేరు తెచ్చుకున్న శక్తి కపూర్ కుమార్తెగా.. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 'సాహో'లో ప్రభాస్ సరసన మెరిసింది. అయితే, ప్రస్తుతం ఈ అమ్మడు.. స్క్రీన్‌ప్లే రైటర్, అసిస్టెంట్ డైరెక్టర్ రాహుల్ మోడీతో పీకల్లోతు ప్రేమలో ఉన్నదంటూ సోషల్ మీడియా కోడై కూస్తున్నది. చెట్టపట్టాలేసుకొని తిరుగుతున్న ఈ జంట.. అడపాదడపా కెమెరా కళ్లకు చిక్కుతూ ఆ వాదనలకు మరింత బలాన్ని ఇస్తున్నది. అంబానీల ఇంట పెళ్లి వేడుక మొదలుకొని.. సన్నిహితుల వివాహ సంబురాల్లోనూ ఈ జంట అనేకసార్లు దర్శనమిచ్చింది. సినిమా ఈవెంట్లలోనూ రాహుల్ మోడీతో కనిపించింది. దాంతో.. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని బీటౌన్‌లో తరచుగా టాక్ వినిపిస్తూనే ఉన్నది. తాజాగా, శ్రద్ధా కపూర్ – రాహుల్ మోడీ కలిసి ఉన్న ఓ వీడియో.. సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నది. ఈ చిన్న వీడియో క్లిప్‌లో రాహుల్‌ను గట్టిగా హత్తుకుని, వీడ్కోలు చెబుతున్నది శ్రద్ధా కపూర్. అయితే, ఈ వీడియోను చూసినవాళ్లంతా.. వాళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారనీ, త్వరలోనే పెళ్లి బాజాలు మోగనున్నాయనీ అంటున్నారు. వైరల్ అవుతున్న సదరు వీడియో కింద పెళ్లి గురించే కామెంట్ల మీద కామెంట్లు పెడుతున్నారు. ఇక శ్రద్ధా కపూర్ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది వచ్చిన 'స్త్రీ2'తో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.800 కోట్లకు పైగా కొల్లగొట్టడంతో శ్రద్ధా ఒక్కసారిగా టాప్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. ప్రస్తుతం 'స్త్రీ3'తోపాటు హృతిక్ రోషన్‌తో క్రిష్ 4, రణబీర్ కపూర్‌తో ధూమ్ 4 లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉన్నది.

# దెయ్యం పట్టిన అమ్మాయి..

తెలుగులో ఇప్పుడిప్పుడే మరింత పాపులర్ అవుతుంది ఈ వయ్యారి. హారర్ నేపథ్యంలో వచ్చిన సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. సినిమాలో దెయ్యం పట్టిన అమ్మాయిగా కనిపించి ప్రేక్షకులను భయపెట్టించిన ఈ వయ్యారి.. ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం గ్లామర్ స్టన్నింగ్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. నిత్యం ఇన్‌స్టాలో వరుస ఫోటోషూట్స్ షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? తనే బాంధవి శ్రీధర్. ఈ పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టలేరు. కానీ మసూద సినిమా హీరోయిన్ అంటే మాత్రం ఇట్టే గుర్తుపడతారు. 2022లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఎలాంటి అంచనాలు లేకుండా అడియన్స్ ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ సాయి కిరణ్ దర్శకత్వం వహించాడు. ఇందులో తిరువీర్, కావ్య కళ్యాణ్ రామ్, శుభలేఖ సుధాకర్, సీనియర్ హీరోయిన్ సంగీత కీలకపాత్రలు పోషఇంచారు. ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందించారు. ఇందులో సంగీత కూతురిగా కనిపించి దెయ్యం పట్టిన యువతిగా కనిపించింది బాంధవి శ్రీధర్. ఈ సినిమాతో మంచి మార్కులు కొట్టేసింది. అంతకు ముందు ఆమె 2019 మిస్ ఇండియా రన్నరప్. అలాగే 2019 మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్. మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019గా నిలిచంది. మసూద సినిమాతోపాటు మళ్లీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి చిత్రాల్లో నటించింది. బాంధవి శ్రీధర్ రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com